TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 42 | సోమవారం 06-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## ప్రాణాలు తీసిన డీజే మోత!

### బతుకమ్మ ఆడుతూ నవ వధువు సహా ఇద్దరు మహిళల మృతి

### నిర్మల జిల్లాలో విషాద ఘటనలు

**నిర్మల్ టౌన్/భైంసా రూరల్, అక్టోబరు 5 :** నిర్మల్ జిల్లాలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో తీవ్ర విషాదం జరిగింది. డీజే సౌండ్ బాక్సుల మోత మధ్య బతుకమ్మ ఆడుతూ ఓ నవవధువు సహా ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. నిర్మల్‌లోని బంగల్‌పేట్ కాలనీలో శనివారం అర్ధరాత్రి జరిగిన వేడుకల్లో డీజే సౌండ్‌తో బతుకమ్మ పాటలు పెట్టుకుని మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ క్రమంలో బిట్లింగు భాగ్యలక్ష్మి(56) అనే మహిళ బతుకమ్మ ఆడుతుండగా గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలి మరణించినట్టు స్థానికులు తెలిపారు. అలాగే భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామంలో జరిగిన ఘటనలో ఐదు నెలల క్రితమే పెళ్లి చేసుకున్న రుషిత(22) అనే నవవధువు ప్రాణాలు కోల్పోయింది.

## ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు...

### ఎమ్మెల్యే పదవికి రాజీనామా.. స్పందించిన దానం నాగేందర్



**హైదరాబాద్:** ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేస్తున్నట్లు సోషల్ మీడియాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని దానం నాగేందర్ ఖండించారు. రాజీనామా ప్రచారం వాస్తవం కాదని స్పష్టం చేశారు. తానంటే గిట్టనివాళ్లు బురద చల్లుతున్నారని ఆరోపించారు. రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని ఆయన వెల్లడించారు. ఆదివారంఉదయం నుంచి దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేస్తున్నారని నెట్టింట జోరుగా ప్రచారం జరిగింది. పార్టీ ఫిరాయింపుల అంశంపై అసెంబ్లీ స్పీకర్ విచారణ చేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో స్పందించిన దానం నాగేందర్ ప్రచారాన్ని ఖండించారు.

# పక్కదారి పడుతున్న పట్టణ పేదరిక నిర్మూలన

### బ్యాంక్ రుణాలకు చూపిన యూనిట్లు పేపర్లకే పరిమితం...

### మహిళా ఆర్థిక సాధికారత ముసుగులో వడ్డీ వ్యాపారం...

### కొంతమంది సి ఏ లు, ఆర్ పి లు బ్యాంక్ లతో కుమ్మక్కు....ఇష్టానుసారంగా గ్రూప్ లు .బ్యాంకులో లోన్స్

### రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ సభ్యుల గంధర గోళం...మెప్మా విభాగం

### గ్రూప్స్ ని అడిట్ చేయాలనీ ప్రజల విజ్ఞప్తి







**తొవ్వ, డెస్క్,అక్టోబర్ 04**

మహిళల ఆర్థిక సాధికారత సాధించి పురుషులతో సమానంగా వ్యాపారాలు ఇతర కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని సమాజానికి ఆయా రాష్ట్రాలను ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లాలని ఏర్పాటు చేసిన డ్వాక్రా, (గ్రామీణ పేదరిక మహిళలకోసం) ఇది దేశ వ్యాప్తంగా కొంత సక్సెస్ అవడం తో 2007లో నాటి యూపీఎస్సీ చైర్మన్ పట్టణ పేదరికం లో మగ్గుతున్న మహిళలను గుర్తించి వారి ఆర్థిక స్వలంభనకు బ్యాంక్ లా ద్వారా సమిష్టి రుణాలను అందించి కుటీర పరిశ్రమలు . ఇతర వ్యాపారాలు .పాల ఉత్పత్తి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సంకల్పించింది అందుకు అనుగుణంగా పట్టణాల్లో ఉన్న మహిళలు ముందుకు రావడం జరిగింది వీరిని ఆయా మున్సిపల్ పరిధిలో మెప్మా అనే ప్రత్యేక విభాగంలో ఉంచి మహిళల లోన్స్ .యూనిట్ల పరిశీలన రెగ్యులర్ గా బ్యాంకు లో తీసుకున్న రుణాలను కట్టేవిధంగా మానిటరింగ్ వ్యవస్థను నెలకొల్పారు.ఇక్కడికి బాగానే ఉన్న అనుకున్న లక్ష్యాలను మెప్మా సాధించకపోగా బ్యాంకులో మహిళలు తీసుకుంటున్న ఋణాలు పారదర్శకత లోపించింది.ముఖ్యంగా బ్యాంకు రుణాలకు వడ్డీ లేకపోవడం తో అవి తీసుకుని అధిక వడ్డీ లకు ఇచే కొత్త దందా షురూ చేశారు.ఇక రాష్ట్ర వ్యాప్తంగా మెప్మాను అడిట్ చేసి గ్రూప్ సభ్యుల నుంచి మొదలుకొని యూనిట్లు బ్యాంకు రుణాలను పూర్తి స్థాయిలో పరిశీలిస్తేనే ఎంత మేరకు అవినీతి జరిగింది దాని పర్యావసానాలు తెలిసే అవకాశం వుంది ,

**యూనిట్ల లేవు.... అంత వడ్డీ వ్యాపారమే ...**

మెప్మా ఏర్పాటు ఆవశ్యకత మహిళలను సంఘటితం చేసి పట్టణ లేదా మున్సిపల్ మహిళా ఆర్థిక స్వాలంబన తద్వారా మున్సిపాలిటీ లోని మహిళలలకి చేదోడు వాదోడుగా వుండటానికి **(Mission for Elimination of Poverty in Municipal Areas (MEPMA)** ఏర్పాటు చేశారు. ప్రతి మహిళ గ్రూప్ ను ఏర్పాటు చేసి సమీప్టిగా యూనిట్లు పంపిణీ చేసి వారి పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్పష్టంగా గైడ్లెన్స్ వున్నా అవేవి పట్టించుకోవడం లేదు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రంలో సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న తెలంగాణాలో మాత్రం అవ్యవస్థ లేకపోవడం తో **Mission for Elimination of Poverty in Municipal Areas (MEPMA)**పనితీరు ప్రశ్నార్థకంగా మారింది ఇక మెప్మా లో అంత గ్రూప్ లీడర్లు ,వారికీ తోడు ,ఆర్ పి లు వీరిని కంట్రోల్ చేయడానికి డీపీఎం, లు వుంటారు ఇక డిపిఎం లని మేనేజ్ చేస్తూ ఆర్ పి లు హవానే చేస్తున్నారు ,రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలో మెప్మా పై అనేక సమస్యలు వస్తున్నాయ్ గ్రూప్ సభ్యులకు తెలియకుండా లీడర్లు,వీరికి దన్నుగా ఆర్ పి లు లోన్లు తీసుకొని ఆ లోన్ మొత్తాలను అధిక వడ్డీలకు బయట ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు ఇక గ్రూప్ లోని సభ్యులకు ఎవరికైనా అత్యవసరంగా లోన్ కావాలంటేవారు బ్యాంకు లకు వెళ్లకుండా ఈ ఫైనాన్స్ చేసే లీడర్లే వీరికి డబ్బులు ఇస్తూ తమ గుట్టు బయటకు రాకుండా చూస్తున్నారు సదరు గ్రూప్ సభ్యులు బ్యాంకు లకు వెళితే తమ గుట్టు బయట పడుతుందని జిమ్మిక్కులు చేస్తున్నారు ఇంతే కాకూండా ఇటీవల భువనగిరి జిల్లా కేంద్రంలో ఓ గ్రూప్ లో వున్న మహిళా వయస్సు 60 దాటిందని తీసివేశారు కానీ సదరు మహిళా పేరుపై బ్యాంకు లో లోన్ తీసుకున్నారు ఇక ఒక గ్రూప్ లో వున్నా సభ్యురాలు మరో గ్రూప్ లో టీమ్ లీడర్లు గా వుంటున్నారు , ఇక బ్యాంకు వ్యవహారానికి వస్తే బ్యాంకర్లు లోన్లు ఇచ్చే ముందు గ్రూప్ సభ్యులల్తో తీర్మానం చేపిన్చుకొని లోన్ అందిస్తారు వారు లోన్ కడుతున్నారా లేదా డీఫ్పాల్టర్ అవుతున్నాయా మానిటరింగ్ చేయడంలో లోపాలు కనబడుతున్నాయ్ . ఇలా ప్రతి వ్యవస్థలోనూ లోపాలను స్పష్టం అవుతున్నాయి ఇటివల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మెప్మా పనితీరుపై ఆరాతీయగా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి, జిల్లాలా వారిగా మెప్మా కార్యకలాపాలపై సంపూర్ణ కధనాలు అందిస్తాం.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాటకాలు

### స్థానిక సంస్థలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన అన్యాయాలపై విస్తృత ప్రచారం చేయాలి

### బీజేపీ పదాధికారుల భేటీలో నిర్ణయం..

### ఎంపీలు, ఎమ్మెల్యేలకు జిల్లాల బాధ్యతలు

### మనది టీం బీజేపీ: అధ్యక్షుడు రాంచందర్‌రావు..

### కలిసికట్టుగా పనిచేద్దాం: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 5:** రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థలకు చేసిన అన్యాయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బీజేపీ నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని మండిపడింది. బీఆర్ఎస్ హయాంలో పంచాయతీలను నిర్వీర్యం చేసిన అంశాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని తీర్మానించింది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ అమలుకు పార్టీ సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎంపీలు, ఎమ్మెల్యేలకు జిల్లాల బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రచార వ్యూహం అమలు చేయాలని.. అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. కలిసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామన్నారు. 'మనది టీం బీజేపీ. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా సత్తా చాటుదాం. ప్రత్యర్థుల ఎత్తులను తిప్పికొడదాం' అని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచితీరదామన్నారు. అందరినీ కలుపుకొని వెళదామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి వార్డు ఎన్నికనూ కీలకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు గతంలో పనిచేసిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పదాధికారులను కూడా భాగస్వాములను చేయాలని చెప్పారు. వారిని కూడా జడ్పీటీసీ ఇన్‌చార్జులుగా, జిల్లా ఇన్‌చార్జులుగా నియమించాలని కిషన్‌రెడ్డి సూచించారు. ఈ నెల 8న మరోసారి విస్తృత సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతంరావు తెలిపారు. సమష్టిగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామని పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పిలుపునిచ్చారు. మోదీ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావాలంటే స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించాలని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య సమన్వయ లోపం ఏర్పడిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## డబ్బులు ఇస్తే తీసుకోండి

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓడితే.. రేవంత్ రెడ్డి కుర్చీ నుంచి దిగిపోడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే.. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రికార్డ్ మెజారిటీతో గెలవనున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చకు సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు. అసెంబ్లీ నిర్వహించమంటే సీఎం రేవంత్ రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ నిర్వహిస్తే.. రేవంత్ రెడ్డిని గల్లా పట్టుకుని నిలదీస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు హరీష్. మందిని ముంచి రేవంత్ రెడ్డి వేల కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఓటుకు వేల రూపాయలు ఇవ్వబోతుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంత ఇచ్చినా తీసుకుని.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని హరీష్ రావు పేర్కొన్నారు.

## బిహార్ ఎన్నికలు నవంబరు 22లోపే

### ఎన్నికల సన్నద్ధతపై పట్నాలో సమీక్ష

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు.. శాసనసభ పదవీకాలం ముగిసే నవంబరు 22వ తేదీలోపే జరుగుతాయని ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ స్పష్టంచేశారు. ఛఠ్ పూజ(ఈ నెల 25 నుంచి 28 వరకు) మాదిరిగానే ఓటింగ్‌లోనూ ఆనందోత్సాహాలతో పాల్గొనాలని రాష్ట్ర ఓటర్లకు పిలుపిచ్చారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశామన్నారు. ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)ను చట్టబద్ధంగానే చేపట్టామని చెప్పారు. త్వరలోనే దీనిని దేశవ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. రెండ్రోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం రెండో రోజు ఆదివారం ఆయన పట్నాలో సహచర ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలతో కలిసి అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బూత్ స్థాయి అధికారు(బీఎల్‌వో)లు కూడా దీనికి హాజరయ్యారు.

# అలాకాకపోతే ఇలాచేద్దాం

### ఏఐసీసీ పార్టీ ఇంచార్జ్ దిశా నిర్దేశం

### స్థానిక ఎన్నికలో పాత రిజర్వేషన్ ప్రకారం జరుపడానికి ముందుకు

### గ్రౌండ్ లెవల్లో పార్టీ కి ఇబ్బందులు కలుగకుండా చూడండి

### రిజర్వేషన్ లేకుంటే ఆయా జిల్లా పార్టీ అధ్యక్షులతో మాట్లాడి జనరల్ స్థానాల్లో బిసి లను నిలబెట్టేయోచన

### పార్టీ గెలుపుకోసం పనిచేసిన నేతలకు అవకాశం ఇవ్వాలి కదా ..అన్న మేడం మీనాక్షి



**తొవ్వ ప్రతినిధి అక్టోబర్ 05:**

స్థానిక ఎన్నికల్లో బిసి నినాదం ఎత్తుకొని అందుకు అనుగుణంగా రిజర్వేషన్ లను కేటాయించి న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు న్యాయపరమైన చిక్కులో చి క్కుకుంది ఇప్పటికే హైకోర్టు లో రిజర్వేషన్ పై అప్పీలుకు వెళ్లగా ఈనెల 8 వరకు తుది గడువు ప్రకటిస్తూ గవర్నర్ వద్ద వున్నా బిల్ పై ఎలాటి నిర్ణయం తీసుకోవద్దని తెలియజేసింది. తుది తీర్పు ఈ నెల 8 కి వాయిదా వేసింది, ఇలా ఉంటే రాష్ట్ర ల్లోని ఇదే అంశం కొంత మంది సుప్రీంకోర్టును ఆశ్రయిన్చారు నేడు దానికి సంబంధించిన తీర్పు వెలువడే అవకాశం వుంది ఈ రెండు కోర్ట్ ల తీర్పులు ఎటునుంచి ఎటువచ్చిన ఎన్నికలకు మాత్రం వెళ్ళాలని అందుకు అనుగుణంగా ప్లాన్ A మిస్ అయితే ప్లాన్ బితో రెడీగా ఉండాలని పార్టీ నేతలకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదివారం ముఖ్యంమత్రి ఇతర మంత్రులు పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు దిశా నిర్దేశం చేసినట్టు విశ్వసనీయ సమాచారం, పార్టీ గెలుపుకోసం గ్రామస్థాయిలో పనిచేసిన నేతలను గుర్తుంచుకొని పనిచేయాలని అదేవిధంగా 2011 జనాభా లెక్కల ప్రకారం ప్లాన్‌బితో ముందుకు వెళ్లాలని తెలిపి నట్టు సమాచారం అందుకు అనుగునంగా పంచా యతీరాజ్ డిపార్ట్ మెంట్ ఇప్పటికే ప్లాన్ బి తో ఎన్నికల ముసా యిదా ఓటర్ల జాబితా సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. అక్టోబర్ 8 తర్వత తీర్పు ను బట్టి రిజర్వేషన్ వ్యవస్థ మార్పు ఉంటుందని పార్టీలో పేరుచెప్పలేని ముఖ్య నాయకులూ చిట్‌చాట్ వివరించారు

**మీనాక్షి దిశా నిర్దేశం**

బి ఆర్ ఎస్ పాలనలో ప్రలోభాలకు లొంగి పోకుండా పార్టీకోసం కష్టపడి గెలిపించిన క్షేత్ర స్థాయి కార్యకర్తలు పార్టీకి చాల ముఖ్యమని వారికీ గ్రామ స్థాయిలో అవకాశాలు రావాలి కదా అని మేడం మీనాక్షి తెలిపారు, 2 సంవత్సర కాలంలో ప్రభుత్వం పై కొంత వ్యతిరేక మైలేజ్ వస్తున్నా నేపథ్యంలో జూబ్లీ హిల్స్ ఎలక్షన్ తో పాటు సానిక ఎన్నికలో సత్తా చాటాలని ఇంచు మించు అన్ని జిల్లా పరిషత్‌లు కైవసం చేసుకోవాలని తెలిపి నట్టు సమాచారం ఏదిఏమైనా ఈ నెల 8 వరకు వేచి చూసి ఆ తర్వాత ప్లాన్ బికి సిద్దమవుదామని నేతలు అనుకున్నారు సమాచారం .

# పలు జిల్లాల్లో జోరు వాన

### ములుగు జిల్లా ఏటూరునాగారంలో 10 సెం.మీ

### భూపాలపల్లి జిల్లాలో పిడుగు పడి మహిళ మృతి



**హైద్రాబాద్, ఆక్టోబర్ 5 :**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం జోరు వాన కురిసింది. ఉమ్మడి కరీంనగర్, రంగారెడ్డి జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. జగిత్యాల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత కురిసింది. ఎండపల్లిలో 8.3 సెం.మీ, మల్యాల మండలం మద్దుట్లలో 6.7 సెం.మీ వర్షపాతం నమోదైంది. కరీంనగర్ జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. సైదాపూర్ మండలం వెన్కేపల్లి, తిమ్మాపూర్ మండలం రేణికుంటలో 6.4 సెం.మీ. వర్షం కురిసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వాన దంచి కొట్టింది. సిరిసిల్లలో 6.4 సెం.మీ, కోనరావుపేటలో 6 సెం.మీ వర్షం కురిసింది. పెద్దపల్లి జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వికారాబాద్ జిల్లాలో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. అత్యధికంగా బషీరాబాద్ మండలంలో 7 సెం.మీ వర్షం కురిసింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజన్‌లోని. చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ తదితర మండలాల్లో 3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం రవీంద్రనగర్‌లో 5.7 సెం.మీ వర్షం కురిసింది. కాగా, పిడుగుపాటుతో మహిళా కూలీ మృతి చెందింది. భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుమ్మళ్లపల్లికి చెందిన ఇసునం లక్ష్మి(50) పత్తి చేనులో పని చేస్తుండగా పిడుగు పడి మృతి చెందింది. మహాముత్తారం మండలం బోర్లగూడెంలో పిడుగుపాటుకు గురై దుక్కిటెద్దు మృతి చెందింది.

**నేడు, రేపు తేలికపాటి వర్షాలు**

రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు ములుగు జిల్లా ఏటూరునాగారంలో అత్యధికంగా 10 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోండి

**బిల్లులు వెంటవెంటనే వస్తున్నాయి**

**బిబిఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగల జనార్ధన్ రెడ్డి**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి. కురవి అక్టోబర్ 6 :**
ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని ఫైనల్ విల్లు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగల జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు స్లాబ్ పోసుకుంటూ ఉంటే గ్రామ శాఖ అధ్యక్షుడు కొబ్బరికాయ కొట్టి స్లాబ్ నిర్మాణాన్ని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని ఫైనల్ బిల్లు వెంటనే వస్తుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులు వెంట వెంటనే బిల్లులు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవానికి లబ్ధి చేకూతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు లబ్ధి చేకూరే విధంగా ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవానికి పనిచేసే ఓటు అడుగుతుందని పనిచేయకుండా ఓటు అడగలేమని ఇప్పటికే పేదవానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అందుకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తవణం సుఖేందర్ రెడ్డి. గ్రామ పార్టీ కార్యదర్శి జక్కుల నాగన్న. సీనియర్ నాయకులు వేమిశెట్టి ప్రసాద్. జెన్నే రమణ. సిహెచ్ రామ్ రెడ్డి. కడారి వీరన్న. బుడేగ రమేష్. గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ పాష. కడారి రవి. కర్ణ. లచ్చినారి. బజ్జూరి చైతన్య రెడ్డి. బొల్లు వెంకన్న. పులి వెంకటరెడ్డి. దూదిమట్ల మహేందర్. తదితరులు ఉన్నారు.

# రాజస్థాన్ రాజధాని జైపూర్లో జరిగే ABRSM సమావేశాలకు బయలుదేరిన తపస్ బృందం



**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 5**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రంగారెడ్డి ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ మరియు తపస్ నారాయణ పేట్ బృందంతో కలిసి ఈ రోజు ఆదివారం నుండి మూడు రోజుల ( అక్టోబర్ 05.06.07 తేదీలలో ) పాటు రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జరిగే అఖిల భారతీయ శైక్షిక్ మహా సంఘ్ కు అనుబంధం సంస్థ తపస్) జాతీయ సమావేశాలకు ఈ రోజు శంషాబాద్ విమానాశ్రయం నుండి బయలు దేరి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు, జాతీయ భావాల పెంపు ఆవశ్యకత మరియు దేశాన్ని ఉన్నత స్థాయిలో నిలపడం కోసం టీచర్లు నిర్వహించాల్సిన కార్యక్రమాలు, చెయ్యాల్సిన కృషి మరియు తదితర అంశాల పై దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులచే సంఘ ప్రతినిధులు ఈ సమావేశాల్లో చర్చిస్తారని అన్నారు. ఇప్పటికే ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుండి తపస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కానుగంటి హనుమంతరావు, నవాత్ సురేష్, రంగారెడ్డి జిల్లా నుండి %ాదీ=ావీ% బాధ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ, నారాయణ పేట్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేర్ కృష్ణ రెడ్డి, నరసింహ, జిల్లా బృందం రవీందర్, కిషోర్ కుమార్, మల్లికార్జున్ లతో పాటు దాదాపు 170 మందికి పైగా తపస్ రాష్ట్ర, జిల్లా, ముఖ్యమైన మండల బాధ్యులు మరియు మహిళా కార్యకర్తలు జైపూర్ కు చేరుకున్నారు.

# బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలి

**బస్సు చార్జీల పెంపు భారాన్ని పేదలపై రుద్దడం సరికాదు**

**తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్**

**తొవ్వ హైదరాబాద్ ,అక్టోబర్ 05 :**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సిటీ బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని విమరించుకోవాలని తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు ఆదివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు మహిళలకు ఉచిత బస్సు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. బస్సుల సంఖ్యను గణనీయంగా తగ్గించి.. బస్సు ప్రయాణాన్ని ఇబ్బందికరంగా మార్చేసింది.. బస్సుల సంఖ్యను పెంచడాన్ని పక్కన పెట్టి చార్జీల భారాన్ని భారీగా పెంచేసిందిపండుగల పేరుతో ప్రజలపై అదనపు చార్జీల భారాన్ని మోపిన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పండుగ ముగియగానే సిటీలో చార్జీలను భారీగా పెంచింది. ఒక్క స్టేజీ దాటితే రూ.10 అదనపు చార్జీ అంటే సామాన్యులు, నిత్యం పని చేసుకుంటేనే బతికేవారి పరిస్థితి ఏం కావాలి?ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేదే సామాన్యులు, పేద, మధ్య తరగతి ప్రజలు.. వారిపై ఇంతలా చార్జీల భారం మోపడం సరికాదు.. ప్రజలకు ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత అన్ని చార్జీలు పెంచి పేదల నడ్డి విరుస్తోందని మండిపడ్డారురేవంత్ రెడ్డి గారి తప్పుడు విధానాలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం




అవుతోందని.. ఇప్పుడు చార్జీల పెంపుతో సామాన్యులు మరిన్ని ఇబ్బందుల పాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ జాగృతి పక్షాన ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారువిలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రావు, యువ జాగృతి అధ్యక్షుడు శివారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు సత్యనారాయణ, జితేందర్, రవి రాథోడ్, పాలె నిష, కిషన్ నాయక్, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సాయమేదీ?

**కామారెడ్డిలో ముఖ్యమంత్రి పర్యటించినా నయా పైసా సహాయం అందలేదు**

**కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ కేంద్రం నుంచి నిధులు తేలేకపోతున్నారు**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**



**నాగిరెడ్డిపేట, గాంధారి, అక్టోబరు 6:** రాష్ట్రంలో వరద బాదితులకు సహాయం అందించడంలో రేవంత్ రెడ్డి సర్కారు విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం పర్యటించి నెల రోజులు గడుస్తున్నా బాధితులకు నయా పైసా కూడా సహాయం అందలేదన్నారు. హరీశ్‌రావు ఆదివారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలో మంజీరా వరద ముంపునకు గురైన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వరదలతో కామారెడ్డి జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, వందలాది ఇళు కూలిపోయాయన్నారు. జిల్లా అధికారులు సర్వే చేసి వరదల వల్ల రూ.344 కోట్ల నష్టం వాటిల్లిందని ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినా 34 రూపాయలు కూడా జిల్లాకు విడుదల కాలేదని విమర్శించారు. బాధిత రైతులకు తక్షణమే ఎకరాకు రూ.25 వేల సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సైతం జిల్లావైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. జిల్లాలో కోతకు గురైన రోడ్లు, గండ్లు పడిన కాల్వలు, చెరువుల మరమ్మతు పనులను కూడా ప్రారంభించలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్‌లో భూముల ధరలు తగ్గాయి కానీ మద్యం ధరలు, ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్యులపై భారం మోపుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే హామీలపై నిలదీయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజారిటీ సీట్లు గెలుచుకుంటుందన్నారు. ఎక్కడైనా బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఒక్కొక్కరి సంగతి చూస్తామని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. తెలంగాణలో బీజేపీ పని అయిపోయిందని, అది పేదల పార్టీ కాదని, ధనవంతుల పార్టీ అని విమర్శించారు. రాష్ట్రంలో వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లినా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు కేంద్ర నిధులు తేవడం లేదని ప్రశ్నించారు. రైల్వే ప్రాజెక్టులకు సహా తెలంగాణకు నిధుల కేటాయింపులో మోదీ సర్కారు వివక్ష చూపుతున్నా రేవంత్ ప్రభుత్వం గట్టిగా నిలదీయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కమలంలో కుమ్ములాటలు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుపై**

**విరుచుకుపడ్డ బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**క్షేత్రస్థాయిలో బీజేపీ పార్టీ పరిస్థితి అధ్వానంగా ఉంది**



**తొవ్వ,ప్రతినిధి .అక్టోబర్ 05:**
కేంద్రంలో అధికారంలో ఉండి ఓ వెలుగు వెలుగుతున్న భాజపా కు మాత్రం రాష్ట్రంలో అనుకున్నంత మేరకు మైలేజ్ రావడం లేదు అందుకుతోడు పార్టీ నేతేలే బహిరంగగా విమర్శలు గుప్పిస్తుండటం తో రాష్ట్ర నాయకత్వం ఎటు తేల్చుకోలేని పరిస్థితి లో పడింది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళా పార్టీ అధ్యక్షుని తీరు పై బీజేపీ ఎమ్మెల్యే కాటి పల్లి వెంకటరమణారెడ్డి.. తీవ్ర విమర్శలు కుప్పించడం చర్చనీయాంశంగా మారింది.ఆదివారం మీడియా తో మాట్లాడుతూ పార్టీ ఆఫీసులో కూర్చొని కార్యక్రమాలు డిసైడ్ చేస్తారు కానీ గ్రౌండ్‌లోకి దిగరా? అంటూ అధ్యక్షుడు రాంచందర్ రావు కు బాణం ఎక్కుపెట్టారు ,ఇక నాయకులను అఫీసిలోకి పిలిచి మాట్లాడటం తోనే సరిపోతుందా అటు సెటైర్లు వేశారు.ఈ ఆఫీసుల్లో కార్యక్రమాలకు రావడమే మా పనా? ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయ లోపం ఏర్పడిధని ఎంపీలు, ఎమ్మెల్సీలు కనీసం కలిసి కూర్చోవడం లేదని అన్నారు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనికి కారణం ఎవరు పార్టీకి తెలియదా అంటూ విమర్శన అస్త్రాలు సంధించారు.

# దొంతి కాంతమ్మకు నివాళులు



**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 5**
నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ శనివారం రాత్రి మృతిచెందగా ఆదివారం హన్మకొండలోని వారి నివాసంలో కాంతమ్మ పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ బయ్యారం టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని సంఘీభావాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు మాజీ టీపీసీసీ సభ్యులు ఎస్కే.జానీ, పోశం వెంకటేశ్వర్లు,మారగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తొవ్వ ప్రతినిధి:అక్టోబర్ 5**
రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బలికే లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆయన తరపున ఎడ్ల నరేందర్ రెడ్డి 5000 రూపాయలు, ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇడెం శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి మరియు తలారి నరసింహ, బలికే నరసింహ, మంగ శ్రీశైలం, బలికే లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మద్యం టెండర్లకు స్పందన కరువు

**294 మద్యం దుకాణాలకు కేవలం 8 దరఖాస్తులే రావడంతో అవాక్కయిన అబ్కారీ శాఖ అధికారులు**

**తొవ్వ హన్మకొండ ,అక్టోబర్ 05:**



తెలంగాణ రాష్ట్రంలో గత నెల 26వ తేదీ నుండి మద్యం దుకాణాల టెండర్లకు దరఖాస్తుల ను ఆహ్వానించడం ప్రారంభించిన ఎక్సైజ్ శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 294 మద్యం దుకాణాలు ఉండగా, కేవలం 8 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి వరంగల్ జిల్లాలో 57 షాపులకు 3 దరఖాస్తులు హన్మకొండ జిల్లాలో 67 షాపులకు ఒకటి జనగామ జిల్లాలో 50 షాపులకు 2 మహబూబాబాద్ జిల్లాలో 61 షాపులకు 2 దరఖాస్తులు దాఖలు చేసిన వ్యాపారులుములుగు, భూపాలపల్లి జిల్లాల్లో 59 షాపులకు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం.

# ఔషధం..నిర్లక్ష్యం..విషం!

### నాణ్యతలేని మందులతో ప్రజలకు ప్రాణ సంకటం

### రసాయనం కలిసిన దగ్గుమందుతో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 14 మంది మృతి



అదో చిన్న ఫార్మా కంపెనీ.. ఎన్నో మందులు తయారు చేసి అమ్ముతోంది.. పెద్ద కంపెనీలతో పోటీపడలేక అడ్డదారులు తొక్కుతోంది.. మందులపై ఎక్కువ ఎమ్మార్పీ (గరిష్ట చిల్లర ధర) ముద్రించి.. అతి తక్కువ ధరకే మందుల షాపులకు హోల్‌సేల్‌గా సరఫరా చేస్తుంది.. వైద్యులకు అడ్డగోలు కమీషన్లు ఆశచూపి.. పేషెంట్లకు తమ మందులే రాసేలా ప్రలోభపెడుతుంది.. ఇటు వైద్యులకు, అటు మందుల షాపులకు బోలెడు లాభం.. ఇంతదాకా బాగానే ఉంది. కానీ అతి తక్కువ ధరకు మందులు, ఆపై కమీషన్లు ఇస్తూ, తాను కూడా లాభం పొందాలంటే.. ఆ ఫార్మా కంపెనీ ఎంత నాణ్యంగా మందులు తయారు చేస్తుంది? చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీయదా? ప్రాణాలకు ప్రమాదం తలెత్తదా? మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో అదే జరిగింది. ఓ చిన్న ఫార్మా కంపెనీ తయారు చేసిన దగ్గు మందులోని విష పదార్థాల కారణంగా ముక్కుపచ్చలారని 14మంది చిన్నారులు చనిపోయారు. మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లాలో పిల్లలకు ఇచ్చిన 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందును ల్యాబ్‌లలో పరీక్షించగా 'డైథైలీన్ గ్లైకాల్ (డీఈజీ), ఇథైలీన్ గ్లైకాల్ (ఈజీ)'గా పిలిచే ప్రమాదకర రసాయనాల ఆనవాళ్లు ఉన్నట్టు తేలింది. తమిళనాడులోని కాంచీపురంలో శ్రేసన్ ఫార్మా కంపెనీకి చెందిన యూనిట్‌లో ఈ దగ్గు మందు తయారైంది. డీఈజీ, ఈజీ రసాయనాలను పరిశ్రమల్లో పెయింట్లు, బ్రేక్ ఫ్లూయిడ్స్, కొన్ని రకాల ప్లాస్టిక్ తయారీలో వినియోగిస్తారు. మందుల తయారీకి వాటితో ఏమాత్రం సంబంధం ఉండదు. అయితే ఔషధాల తయారీలో వాడే గ్లిసరిన్ వంటి ముడి పదార్థాల రవాణా సమయంలో వాటిలో డీఈజీ, ఈజీ చేరే అవకాశం ఉంటుంది. డీఈజీ, ఈజీ మన శరీరంలో మూత్రపిండాలు, కాలేయంతోపాటు నాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయి. చిన్నారుల్లో ప్రాణాంతకంగా మారుతాయి. చిన్న ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం వైద్యులను, మందుల దుకాణాల వారిని ప్రలోభపెట్టడం సాధారణంగా మారిపోయింది. అతి తక్కువ ధరకు ఇచ్చే ఆ మందులపై ఎమ్మార్పీ మాత్రం పెద్ద పెద్ద కంపెనీల మందులకన్నా ఎక్కువగా ఉంటుంది. దీనితో వైద్యులు, దుకాణాల వారికి భారీగా మార్జిన్లు మిగులుతాయి. దీనితో వైద్యులు తమ వద్దకు వచ్చే రోగులకు ఆ కంపెనీల మందులే రాస్తున్నారు. ఫార్మా కంపెనీల్లో పరిస్థితులు, పరికరాలు, ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. కానీ ఈ విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని, తూతూమంత్రంగా పరిశీలించి వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

### 'దగ్గు మందు' కంపెనీల్లో తనిఖీలు

మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో దగ్గు మందుతో చిన్నారులు మృతి చెందడంతో కేంద్రం అప్రమత్తమైంది. ఆదివారం అన్ని రాష్ట్రాల వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా దగ్గు మందు తయారీ సంస్థల వివరాలు సేకరించి.. వెంటనే ఆయా యూనిట్లలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్రం ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ, ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు, పరీక్షలకు ఏర్పాట్లు ప్రారంభించారు. – సెంట్రల్ డెస్క్

### పిల్లల మృతి కేసులో వైద్యుడి అరెస్టు

మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారాలో దగ్గుమందు కారణంగా పిల్లలు మృతి చెందిన ఘటనలో ప్రభుత్వ వైద్యుడు ప్రవీణ్ సోనిని ఆ రాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. ఈ దగ్గుమందు తయారుచేసిన సంస్థపైనా కేసు నమోదు చేసినట్లు అధికారులు ఆదివారం వెల్లడించారు. కోల్డ్రిఫ్ దగ్గు మందుపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిషేధించింది. ప్రవీణ్ సోని ప్రైవేటు ప్రాక్టీసు చేస్తూ ఈ దగ్గుమందును సిఫారసు చేసినట్లు ఛింద్వారా ఎస్పీ చెప్పారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రవీణ్‌ను వైద్య విధుల నుంచి సస్పెండ్ చేసింది. మరోవైపు తమిళనాడు డ్రగ్ కంట్రోల్ అధికారులు ఈ నెల 2వ తేదీన ఇచ్చిన తమ నివేదికలో శ్రేసన్ ఫార్మాస్యూటికల్స్ తయారుచేసిన కోల్డ్రిఫ్ దగ్గుమందు డైఇథలీన్ గ్లైకాల్(48.6)తో కల్తీ అయ్యిందని పేర్కొంది.

# యుద్ధాల చీకటిలో మానవత..

'ఇక యుద్ధం వద్దు, ఇంకెప్పుడూ యుద్ధం వద్దు' అని 1965లోనే పోప్ ఆరవ పాల్ ఘోషించారు. శాంతిని కోరుకునేవారు ఆయనను అభిమానించకుండా ఎలా ఉంటారు? యుద్ధాలు ఏ సమస్యనూ పరిష్కరించవు. శత్రుత్వాన్ని, విద్వేషాన్ని మాత్రమే పెంపొందిస్తాయి. 1945లో 51 దేశాలు సమున్నత ఆశయాలతో ఐక్యరాజ్యసమితిని సృష్టించాయి. అన్ని దేశాలూ శాంతి సామరస్యాలతో శాంతియుత సహజీవనం చేస్తూ సంపద్వంతం చేస్తూ తమ ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తాయని ఆశించాయి. చరిత్ర చెప్పిందేమిటి? ఐక్యరాజ్యసమితి విఫలమయిందనే కాదూ? ఆ ప్రపంచ సంస్థ చూస్తుండగానే గత ఎనిమిది దశాబ్దాలలో అనేక యుద్ధాలు జరిగాయి. ప్రస్తుతం రెండు యుద్ధాలు ప్రపంచాన్ని కుదిపివేస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ఫిబ్రవరి 24, 2022న ఆరంభమయింది. ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడంతో ప్రజ్వరిల్లిన ఈ యుద్ధాగ్నులు ఇప్పటికీ ఆరలేదు. ఎప్పటికి ఆరిపోతాయో తెలియదు. సోవియట్ యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ రిపబ్లిక్స్ ఉనికిలో ఉన్నప్పుడు ఉక్రెయిన్ అందులో భాగంగా ఉండేది. చాలా మంది రష్యన్లు, రష్యన్ భాష మాట్లాడేవారు ఉక్రెయిన్‌గా పిలవబడే ప్రాంతంలో నివశిస్తుండేవారు. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక గణతంత్ర రాజ్యంగా ప్రభవించింది. 2014%–%22 సంవత్సరాల మధ్య ఉక్రెయిన్ ప్రాంతాలు అయిన క్రిమియా, డొనెట్స్క్, లుహన్స్కిలను రష్యా ఆక్రమించుకుని బలవంతంగా తనలో కలిపివేసుకున్నది. తనను వ్యతిరేకించే సైనిక కూటమి 'నాటో' సభ్యత్వానికై ఉక్రెయిన్ దరఖాస్తు చేసుకుందని, ఉక్రెయిన్‌ను ఉపయోగించుకుని నాటో దేశాలు తనను చుట్టుముట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని, తత్కారణంగా తన జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడినందునే ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడం అనివార్యమయిందని రష్యా సమర్థించుకున్నది. ఉక్రెయిన్ ఒక సార్వభౌమిక దేశం. ఆ దేశం నాటోలో చేరినా, చేరకపోయినా స్వతంత్ర దేశంగా మనుగడ సాగించేందుకు ఆ దేశానికి సంపూర్ణ హక్కు ఉన్నది. ప్రపంచ దేశాలు ఆ హక్కును గౌరవించాలి. ఉక్రెయిన్ స్వతంత్ర రాజ్యంగా సంపూర్ణ రక్షణతో మనగలిగేందుకు ప్రపంచం హామీ పడాలి. మూడేళ్ల క్రితం ప్రారంభమైన యుద్ధం ఉక్రెయిన్ మనుగడకు తీవ్ర హానికరంగా పరిణమించింది. సెప్టెంబర్ 10, 2025 నాటికి రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లో 14,116 మంది పౌరులు మరణించారని, 36,481 మంది క్షతగాత్రులు అయ్యారని ఆ దేశంలో ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం ప్రతినిధులు సమగ్ర సాక్ష్యాధారాలతో నమోదు చేశారు. 56 లక్షల మంది ఉక్రెయిన్ పౌరులు ఇతర దేశాలకు పరారవ్వగా మరో 37 లక్షల మంది పౌరులు దేశంలోనే నిరాశ్రయులు అయ్యారు. ఈ యుద్ధంలో ఉభయ పక్షాలలోను (రష్యా తరపున పోరాడుతున్న కొరియా సైనికులతో సహా) మొత్తం పది లక్షల మందికి పైగా సైనికులు మరణించారు. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు వందల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు, సైనిక సామగ్రిని సరఫరా చేస్తున్నాయి (ఈ యుద్ధంలో నేరుగా పాల్గొనేందుకు అవి వెనుకాడుతున్నాయి). అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధంలో ఓడిపోతోంది. అన్ని విధాల భారీనష్టాలు చవిచూస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి చేసి ఈ యుద్ధాన్ని నిలిపివేయగల దక్షత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఉన్నది. అయితే ట్రంప్ అందుకు సుముఖంగా లేడు. ఆత్మరక్షణకై ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. నైతికత, న్యాయబద్ధత ఉక్రెయిన్ పక్షానే ఉన్నాయి. అయినా నిస్సహాయంగా నలిగిపోతోంది. అమెరికా ఊగిసలాట ధోరణి, ఐక్యరాజ్యసమితి అసమర్థతకు ఉక్రెయిన్ బలవుతోంది. ఉక్రెయిన్ యుద్ధం పనికిమాలిన, అనైతిక యుద్ధమని ఒక బలమైన దేశం, పొరుగున ఉన్న ఒక బలహీన రాజ్యంపై చేస్తున్న దురాగతం మినహా మరేమీ కాదని చరిత్ర తప్పక నమోదు చేస్తుంది. ప్రపంచాన్ని అమితంగా కలవరపరుస్తోన్న మరో యుద్ధాన్ని హమాస్ ప్రారంభించింది. పాలస్తీనాలో భాగమైన గాజా ప్రాంతాన్ని పరిపాలిస్తున్న మిలిటెంట్ గ్రూపే హమాస్. ఈ పశ్చిమాసియా ప్రాంతం ఇప్పటికే అనేక యుద్ధాలతో అతలాకుతలమైపోయింది. అక్టోబర్ 7, 2023న హమాస్ ఎలాంటి కవ్వింపు లేకుండా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. ఇది సమర్థించరాని చర్య. హమాస్ దాడిలో 1200 మంది ఇజ్రాయెలీ పౌరులు మరణించారు. మరో 251 మంది ఇప్పటికీ హమాస్ వద్ద బందీలుగా ఉన్నారు. హమాస్ దాడిపై ఇజ్రాయెల్ భీకరంగా ప్రతిస్పందించింది. ఎడతెగని, బహుముఖీనమైన దాడులు ప్రారంభించింది. గాజా నుంచి పాలస్తీనియన్లు అందరినీ గెంటివేయడమే ఇజ్రాయెల్ లక్ష్యంగా ఉన్నది. పాలస్తీనియన్లు లేని గాజాను పూర్తిగా ఇజ్రాయెల్‌లో కలుపుకోవడమే లక్ష్యంగా ఉన్నది. ఇజ్రాయెల్ ఇప్పటికే మరో పాలస్తీనియన్ ప్రాంతమైన వెస్ట్ బ్యాంక్‌ను చాలావరకు ఆక్రమించుకుని అక్కడి జనజీవనాన్ని నియంత్రిస్తోంది. పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి ఒక పరిష్కారంగా ఉన్న రెండు దేశాల సిద్ధాంతాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో 67,000 మంది మరణించారు. వారిలో అత్యధికులు మహిళలు, బాలలే. పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైన మౌలిక సదుపాయాలు అన్నీ ధ్వంసమైపోయాయి. ఆహారం, మంచినీరు, ఔషధాలు అందుబాటులో లేక పాలస్తీనియన్లు చనిపోతున్నారు. హమాస్ దాడికి ప్రతీకారంగానే తాము దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ సమర్థించుకొంటోంది. అయితే ఇది సమర్థించలేని విషయం. ఇజ్రాయెల్ దాడులు మహాభీకరంగా ఉన్నాయి. ఎడతెగకుండా సాగుతున్నాయి. పైగా ఈ దాడుల లక్ష్యం న్యాయవిరుద్ధమైనది.. ఎంతమాత్రం ఆమోదయోగ్యమైనది కాదు. మాతృభూమిని కలిగి ఉండేందుకు పాలస్తీనియన్లకు హక్కు ఉన్నది. గాజాలో శాంతికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 20 అంశాల 'శాంతి ప్రణాళిక' నొకదాన్ని ప్రతిపాదించారు. ఇజ్రాయెల్ డిమాండ్లను చాలావరకు ఆమోదిస్తున్నట్టు ఈ శాంతి ప్రణాళిక కనిపిస్తున్నది. నేనీ వ్యాసం రాస్తున్న సమయానికి హమాస్ ఆ శాంతి ప్రణాళికను ఆమోదిస్తున్నదీ లేనిదీ తెలియరాలేదు. అన్నీ కోల్పోయి ఆకలి దప్పులతో అలమటిస్తున్న పాలస్తీనియన్లకు శాంతిని సమకూర్చాలంటే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడం మినహా హమాస్‌కు గత్యంతరం లేదు. అయితే ట్రంప్ శాంతి ప్రణాళికను ఆమోదించడమంటే పాలస్తీనియన్ల భవిష్యత్తును బాహ్యాశక్తులకు స్వాధీనం చేయడమే అవుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఇంతకూ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక ప్రకారం పాలస్తీనా 157 దేశాల గుర్తింపుతో ఒక సార్వభౌమిక దేశంగా ప్రభవించేందుకు దోహదం జరుగుతుందా లేదా అన్న విషయమై స్పష్టత లేదు. హమాస్‌ను, పాలస్తీనియన్లను ఒకటిగా చూడడం సమంజసం కాదు. ఏమైనా హమాస్ దుస్సాహసం చాలా అవమానకరంగా ముగిసిందని చెప్పక తప్పదు. అంతేకాదు, పాలస్తీనియన్ల హక్కుల అణచివేత యథావిధిగా కొనసాగుతుంది. సరే, ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ చాలావరకు సూత్రబద్ధమైన వైఖరిని పాటిస్తూ వస్తోంది.

## దొంతిని పరామర్శించిన రాష్ట్రప్రభుత్వ సలహాదారులు వేం,ఇతర నేతలు



**తొవ్వ ,అక్టోబర్ 09:**
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ శనివారం మృతిచెందగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ కావ్య, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం,రేవూరి, నాయిని, గండ్ర, నాగరాజు గారు..దొంతి కాంతమ్మ భౌతికఖాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు , ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## చిన్ననాటి స్నేహితురాలును ఓదార్చిన జాగృతి అధ్యక్షురాలు కవిత

**తొవ్వ, డెస్క్, అక్టోబర్ 05:**



తన చిన్ననాటి స్నేహితురాలు వెంకటలక్ష్మినిభర్త మల్లారెడ్డి మరణించడంతో ఆదివారం సిద్ధిపేట జిల్లా చింతమడక వెళ్లి ఆదివారం పరామర్శించారు జాగృతి అధ్యక్షురాలు కవిత 20 రోజుల వ్యవధిలోనే రెండోసారి చింతమ డకకు రావాల్సిన సందర్భం వచ్చిందని చిన్ననాటి స్నేహితురాలు వెంకట లక్ష్మీ భర్త మరణించడంతో ఈ కష్టసమయంలో ఆమెను ఓదార్చి ధైర్యం ఇవ్వాలని స్నేహితురాలిగా ఇక్కడికి వచ్చాను అని అన్నారు 20 రోజుల క్రితం నేను బతుకమ్మ ఆడాటానికి వచ్చినప్పుడు గ్రామస్తులంతా కలిసి పెద్ద ఎత్తున బతుకమ్మలతో వచ్చి నాకు స్వాగతం పలికారు.. ఆ రోజు నా స్నేహితులు వెంకటలక్ష్మీ, బాలమణి తో కలిసి చిన్నప్పుడు బతుకమ్మ ఆడుకున్న రోజులను గుర్తు చేసుకున్నాం.. నాతో కలిసి ఆడిపాడిన వెంకటలక్ష్మికి ఈరోజు పెద్ద కష్టం వచ్చింది.. అనుకోకుండా ఆమె భర్త చనిపోవడాం బాధాకరమని . ఈ క్లిష్టసమయంలో వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నాన్నారు ఆడబిడ్డకు భర్తను కోల్పోవడానికి మించిన కష్టం ఇంకొకటి ఉండదని .. ఆమె ఈ కష్టం నుంచి బయట పడాలని, వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని వేడుకుంటున్న అని అన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం మహోద్యమం

### కోర్టులను ఆశ్రయిస్తూనే ప్రజా పోరాటాలు

### బీసీ అఖిలపక్ష నేతల సమావేశంలో తీర్మానం



**ఖైరతాబాద్, అక్టోబరు 5:** బీసీ రిజర్వేషన్లను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. వాటిని అమలు చేయకుండా హైకోర్టు, సుప్రీం కోర్టులను ఆశ్రయించడంపై బీసీ అఖిలపక్ష నేతలు భగ్గుమన్నారు. ఈ విషయంలో న్యాయపరంగా పోరాడుతూనే తెలంగాణ ఉద్యమం మాదిరిగా పోరాటానికి సిద్ధం కావాలని తీర్మానించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం లక్డీకపూల్‌లోని అశోకా హోటల్‌లో బీసీ ప్రజా ప్రతినిధుల, బీసీ కుల సంఘాల, అఖిలపక్ష సమావేశం ఎంపీ ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల సాధన పోరాటానికి ఇదే సరైన సమయమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని తెలిపారు. బీసీలకు 42శ్ల రిజర్వేషన్లు అమలయ్యేలా అందరం కలసి పని చేయాలని మాజీ గవర్నర్ దత్తాత్రేయ అన్నారు. కొన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు 50 శాతం దాటాయని, ఇక్కడ కూడా రిజర్వేషన్ల అమలు కోసం అసెంబ్లీ, పార్లమెంట్‌లో కృషి జరగాలని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై కోర్టుల్లో పోరాడుతూనే ప్రజా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు ఇచ్చినట్లే మన వద్ద అమలయ్యేలా బీసీలు ఐక్యంగా పోరాడాలని మాజీ ఎంపీ వీహెచ్ అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాసగౌడ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మల్క కొమురయ్యతో పాటు కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగు సమస్యలు తీరేనా



హైదరాబాద్ : 'వానాకాలం పంటల సాగుకు సన్నద్ధం కావాలని... అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే కంపెనీలు, నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని...' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వ్యవసాయశాఖ అధికార్లతో ఇటీవలే సచివాలయంలో జరిపిన సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ...ఇప్పటికే అన్ని జిల్లాలకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని... ఈ సీజన్‌లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్‌లో ఉన్నాయని, సీఎంకు అధికారులు వివరించారు. కానీ, ఆచరణలో ప్రతి సంవత్సరం జరుగుతున్నది మరో విధంగా ఉంటున్నది. ఈ సంవత్సరం కూడా దానికి భిన్నంగా ఉండబోదని భావించాల్సి వస్తున్నది. మొత్తం విత్తన అవసరాల్లో ప్రభుత్వ విత్తన సరఫరా 20శాతం మాత్రమే. అలాగే ఎరువుల కొరత కూడా ఉంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని సాధారణం కంటే ముందే తాకాయి. తెలంగాణలో కూడా రుతుపవనాలు వ్యాపించాయి. ఫలితంగా రాష్ట్రంలో తొలకరి జల్లులు పడుతున్నాయి. దీంతో రైతాంగానికి ఆశ కలుగుతోంది. గత ఏడాది అకాల వర్షాలు, నాసిరకం, కల్తీ విత్తనాలు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటం వంటి సమస్యలన్నీ రైతులను నష్టపరిచాయి. దీంతో రైతు ఆత్మహత్యలు కొనసాగాయి. ఇది బాధాకరమైన విషయం. అయినా సాగునే నమ్ముకొన్న రైతాంగం బాధల్ని దిగమింగుకొని మళ్లీ ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు సిద్ధపడ్డారు. 'తమది రైతు ప్రభుత్వమ'ని చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఖరీఫ్ సాగుకు అన్ని విధాలా తోడ్పడాలి. రాష్ట్రంలో ఈ సంవత్సరం కోటి 34 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు ఖరీఫ్‌లో సాగు కానున్నాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో వరి 66.80 లక్షల ఎకరాల్లో, పత్తి 50 లక్షల ఎకరాల్లో... అలాగే మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, సోయాబీన్, మినుములు, కంది, ఇతర ఉద్యానవన పంటలు వేయనున్నారు. ఇందుకు వరి విత్తనాలు 16.70 లక్షల క్వింటాళ్లు, 90 లక్షల పత్తి ప్యాకెట్లు, క్వింటాళ్ల కొద్దీ సోయాచిక్కుడు విత్తనాలు అవసరం అవుతాయి. అయితే విత్తనాలు అందుబాటులో ఉంచామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా, విత్తనాల లోటును ఆసరా చేసుకొన్న వ్యాపారులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ప్రభుత్వం కఠిన చర్యల పేరుతో విత్తన కంపెనీలపై కాకుండా, అమ్మేవారిలో కొందరిపై చర్యలు చేపట్టి, చేతులు దులుపుకుంటున్నది. ఇది నకిలీ విత్తన సమస్యకు పరిష్కారం కాదు. ఈ సందర్భంగా జన్యు శాస్త్రవేత్త సుమన్ సహాయ్ చెప్పిన మాటలు గమనార్హం. "విత్తనాలపై ప్రైవేట్, కార్పొరేట్ బహుళజాతి సంస్థల గుత్తాధిపత్యం భారత్‌లో వ్యవసాయ రంగానికి పెనుముప్పుగా మారింది. అన్నదాతలకు నష్టాలను మిగల్చటంతో పాటు నేల సాంద్రత దెబ్బతినటంతో సహా అనేక దుష్పరిణామాలకు కారణమవుతోంది. హరిత విప్లవ సమయంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో విత్తనాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేశారు. మొదట్లో అవి విత్తనాలను ఉత్పత్తి చేయించి రైతులకు పంపిణీ చేయించేవి. క్రమేపీ వాటిని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు కార్పొరేట్, బహుళజాతి సంస్థల రాజ్యం నడుస్తోంది." "సాగు విస్తీర్ణం లక్ష్యాలను ప్రైవేట్ రంగం తమకు అనుకూలంగా మార్చుకొంటోంది. రైతులను మోసం చేస్తోంది. కొనుగోలు చేసే రైతులకు రశీదులు ఇవ్వడం లేదు. విత్తన నాణ్యతను ముందుగా గుర్తించే వ్యవస్థ లేదు. పంటలు వేసి నష్టపోయిన తరువాతే లోపాలు బయటపడుతున్నాయి. మోసపూరిత సంస్థలపై చర్యల్లేవు. రైతులకు నష్టపరిహారం కూడా ఇచ్చే పరిస్థితి లేదు." ఈ పరిస్థితులన్నీ మారాలి. వాస్తవానికి ఖరీఫ్ సాగుకు విత్తనాలు, ఎరువులతో పాటు, రుణాలు, వ్యవసాయ పరికరాలు, పురుగు మందులూ అవసరమే. అవి కౌలు రైతులతో సహా పేద, మధ్యతరగతి రైతాంగానికి సగం సబ్సిడీతో సకాలంలో ప్రభుత్వమే అందించాలి. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సరఫరా చేయాలి. అన్ని పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర చట్టబద్ధంగా కల్పించి అమలు చేయాలి. ఇందుకు కేంద్ర, రాష్ట్ర పాలకులు తగిన ప్రణాళికలు రూపొందించి కృషి చేయాలి. అప్పుడే ఖరీఫ్ సాగుతో సంతృప్తికరమైన ఫలితాలు వస్తాయి.


# యుద్ధలాభం ఆయుధ వ్యాపారులకే

పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత సంభవించిన పరిణామాలు విస్తృత చర్చకు దారితీశాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా స్వాధీనం చేసుకోడమే తమ ధ్యేయమన్న బీజేపీ నాయకుల సారథ్యంలో భారత్ వెనక్కి తగ్గిందనే ప్రచారం సాగింది. దీనిని తుడిచిపెట్టడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చాటుతూ దేశమంతా ఊరేగింపులు జరిగాయి. వాస్తవంలో పూర్తిస్థాయి యుద్ధం దరిదాపులకు వెళ్లిన భారత, పాకిస్థాన్‌లు ఉన్నపళంగా ఘర్షణలను విరమించుకున్నాయి. ఇది సిమ్లా ఒప్పందం మేరకు రెండు దేశాల మధ్య చర్చల ద్వారానే జరిగిందని తాజాగా ప్రకటించుకున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చొరవతోనే యుద్ధం ఆగిందన్న సమాచారం మెరుపు వేగంతో వ్యాపించింది. అప్పుడు దానిని రెండు దేశాల పాలకులూ తక్షణమే ఖండించలేదు. యుద్ధమే జరిగితే సంభవించబోయే ఘోర పరిణామాల గురించి వివరించనక్కరలేదు. అటువంటి భయానక స్థితిని తొలగించినందుకు, భారత పాకిస్థాన్ పాలకులను ఇందుకు ఒప్పించినందుకు అమెరికా అధ్యక్షుడిని అభినందించడంలో తప్పు లేదు. అయితే ఇంతటితో యుద్ధ భాష ఆగకపోడమే ఆందోళనకరం. పరస్పరం పిప్పి, పిండి చేసుకోవాలన్న 'మీసాల' మెలివేత కొనసాగుతూనే ఉంది. ఇది రెండు దేశాల పాలకులు తమ ప్రజల్లో పొరుగు దేశం పట్ల ద్వేషాన్ని మరింతగా పెంచి రాజకీయంగా లాభపడడానికి పాటిస్తున్న వ్యూహమే. దీనివల్లనే శాశ్వత చర్చలకు ఆటంకం కలుగుతున్నది. ఇక్కడే మరొక బాధాకర పరిణామం%-%1971లో బంగ్లాదేశ్ అవతరణకు దారితీసిన యుద్ధంలో అమెరికాను సైతం ధిక్కరించిన ఇందిరాగాంధీతో మోదీని పోల్చుతున్నారు. తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ల మధ్య తలెత్తిన ఆ యుద్ధం వల్ల లక్షలాదిమంది తూర్పు పాకిస్థానీయులు మన దేశంలోకి పారిపోయి రాడంతో ఇందిరాగాంధీ భారత దళాలతో ముక్తిబాహినిని సృష్టించి బంగ్లాదేశ్ అవతరణకు తోడ్పడ్డారు. అయితే ఆ యుద్ధం వల్ల సంభవించిన మానవ శోకం చెప్పనలవి కానిది. మోదీ పాకిస్థాన్‌ను ఆ విధంగా ఓడించ లేకపోయారని అనడం యుద్ధ పిపాసనే సూచిస్తున్నది. ఇది తమ ఓటు బలాన్ని తగ్గిస్తుందని, చేరువలో ఉన్న బిహార్ ఎన్నికల్లో దెబ్బ తింటామని బీజేపీ భయపడుతున్నది. అంతేగాని పూర్తి స్థాయి యుద్ధానికి వెళ్లకుండా నిగ్రహం పాటించినందుకు సంతోషించడం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా మోదీ పాకిస్థాన్ పీచమణిచారన్న అభిప్రాయాన్నీ బలంగా నాటుతున్నారు. పాకిస్థాన్‌ను మోకాళ్ళ మీదకు తెచ్చామని ఆయన కూడా ప్రకటించారు. ఈ అవకాశం, ఈ స్వేచ్ఛ తమకు ఇచ్చినందుకు భారత దళాలు ప్రధాని మోదీకి మొక్కుతున్నాయి అనేవారూ బయలుదేరారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఇంతవరకూ జరిగిన నాలుగు యుద్ధాల్లో అసంఖ్యాకంగా సైనికులు మరణించారు. ఆయుధాలకోసం రెండు దేశాలు విశేషంగా డబ్బు తగలబెట్టాయి. భారత ఉపఖండంలో రాజకీయం ఇప్పటికీ మతోన్మాదం ప్రాతిపదికనే కొనసాగుతున్న మాట కాదనలేని సత్యం. కశ్మీర్ పరిణామాలకూ అదే ఇంధనమవుతున్నది. హిందూత్వ రాజకీయాల మత కోణం దేశ ప్రజల మధ్య సృష్టిస్తున్న విభజన గురించి వివరించనక్కరలేదు. మతపరంగానో, సరిహద్దు వివాదం పరంగానో యుద్ధం తలెత్తితే అవతలి దేశాన్ని చీల్చి చెండాడాలని, దాన్ని నామరూపాలు లేకుండా చేసేయాలని పళ్ళు పటపటా కొరకడాన్ని అటూ ఇటూ గల ప్రజలకు అలవాటు చేశారు. భారత సైనిక దళాల మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకుంద్ నరవానే యుద్ధాన్ని గురించి కొద్ది రోజుల క్రితమే మంచి మాటలు చెప్పారు. యుద్ధాలు బాలీవుడ్ సినిమాలు కావన్నారు, యుద్ధాల్లో ఎంతమంది చనిపోతారో, మరెంతమంది వికలాంగులై జీవితాంతం ఎడతెగని వ్యథను అనుభవిస్తారో గుర్తు చేశారు. కురుక్షేత్రం లాంటి యుద్ధ గాథలు సినిమాల్లో, నాటకాల్లో చూడ్డానికే బాగుంటాయి. ఒకరినొకరు నరుక్కోడం, శత్రువు రొమ్ము చీల్చి రుధిరమ్ము తాగడం వాస్తవంలో ఎంతమాత్రం కోరదగినవి కావు. ఇప్పుడు



సరిహద్దుల రక్షణలో కన్నార్పకుండా కాపలా కాస్తున్నవారిలో, యుద్ధాల్లో ప్రాణాలు విడుస్తున్నవారిలో అత్యధికులు పేద బహుజనులే. ఉపాధి కరువై పొట్ట కూటి కోసం సైన్యంలో చేరుతున్నవారే ఎక్కువమంది. పహల్గాం ఉగ్ర దాడి బహు హేయమైనది. ఈ ఉన్మాదులు భారత, పాకిస్థాన్‌లు చేరువ కాకుండా అన్ని తంత్రాలను ప్రయోగిస్తున్నారు. రెండు దేశాల మధ్య మతపరమైన దూరాన్ని పెంచి దాన్ని అధిగమించడానికి వీలు లేని స్థాయికి తీసుకువెడుతున్నారు. భారత వ్యతిరేక ఉగ్రశక్తులకు పాకిస్థాన్ సైన్యం అండదండలు లభిస్తున్నాయి. అది పాక్ ప్రేరిత ఉగ్రవాదమే. అయితే ఈ విషయాన్ని మనం నమ్ముతున్నంతగా మిగతా ప్రపంచం నమ్మడం లేదు. మిగతా దేశాలు భారత్, పాకిస్థాన్లను ఒకేలా చూస్తున్నాయి. ఈ విషయాన్ని భారత పాలకులు తెలుసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌ను భారత్ గట్టి దెబ్బే తీసింది. అంతటితో ఆగకుండా పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలియజేయడానికి దేశ దేశాలకు పార్లమెంటు సభ్యుల బృందాలను పంపించడం బాగుంది. అయితే అది కూడా రాజకీయ విభేదాలకు దారి తీయడం బాధాకరం. పాకిస్థాన్‌పై బలంగా విరుచుకుపడ్డాం గాని పహల్గాం దాడి ముష్కరులను కనుక్కోడంలో జాప్యం జరుగుతున్నది. వారెవరో స్పష్టంగా తెలిస్తే బాగుంటుంది. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలని భావిస్తున్న దేశాల ప్రజలు యుద్ధోన్మాదంతో వూగిపోడం సరైనది కానే కాదు. ఇది రక్షణ ఖర్చును ఆకాశానికి చేర్చి ప్రజలను కనీస విద్య, వైద్యం కూడా దొరకని దారిద్ర్యంలో కూరుకుపోయేలా చేస్తుంది. వాస్తవానికి టెర్రరిజం సమస్య చాలా లోతైనది. ప్రపంచ పాలకులు ముఖ్యంగా అమెరికా ఇజ్రాయెల్ వంటి దేశాలు చిత్తశుద్ధితో ఆలోచిస్తే వాటి అసలైన మూలాలు కనిపిస్తాయి. భారత పాకిస్థాన్‌లకూ ఇదే వర్తిస్తుంది. టెర్రరిజం గాని, వామపక్ష ఉగ్రవాదం గాని ఊరకే ఆకాశం నుంచి ఊడిపడేవి కావు. మెజారిటీ, మైనారిటీలు హాయిగా శాంతియుత సహజీవనం చేస్తున్న చోట సెక్యులరిజం వర్ధిల్లుతున్న దేశంలో మతపరమైన మెజారిటీని మైనారిటీల మీదికి రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యమనిపించుకోదు. పాక్‌కు జీలం నది నీటిని ఆపడం గాని, ఘర్షణలకు కారణమయ్యారని భావించి వారి ఇళ్లు కూల్చి తల మీద కప్పు లేకుండా చేయడం గాని మానవీయమైన పనులు కావు. కక్ష కక్షనే ఇస్తుంది. ఉగ్రవాదానికి అది కూడా దారి తీస్తుంది. మన దేశంలో అధిక సంఖ్యాకుల మతస్వామ్యం వంటిదే రాజ్యమేలుతున్నది. వక్ఫ్ బిల్లులో మోదీ ప్రభుత్వం తేదలిచిన మార్పులను సెక్యులర్ రాజ్యాంగ రక్షకురాలైన సుప్రీంకోర్టు తీవ్రంగా ప్రశ్నించడమే ఇందుకు నిదర్శనం. ఉగ్రవాదం క్రూరమృగం కంటే ప్రమాదకరమైనది. దాని నిజమైన మూలాలు తెలుసుకొని వాటిని నిర్మూలించినంతవరకూ పేట్రేగుతూనే ఉంటుంది.

# ప్రభుత్వోద్యోగులు జవాబుదారీగా ఉండాలి



పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాలు నిర్వీర్యం చేయకుండా నిరోధించడానికి ఆటంకం కలిగిస్తున్న 'సద్దుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టం, నేర విచారణ చట్టం తదితర చట్టాలలో ఉన్న నిబంధనలను రద్దు చేయాల్సిన అవసరం ఉంది.పాత-కొత్త భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం నిత్యం బాధితులు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వీరు ఆ అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన సమస్యల కోసం కొద్ది సంఖ్యలో ప్రజలు వీరి వద్దకు రావాలి. దానికి విరుద్ధంగా చిన్న సమస్యల నుంచి పరువు-మర్యాదలు, జీవన్మరణ సమస్యల దాకా వీరి వద్దకు వచ్చి మొరపెట్టుకుం టున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి చిన్న పనికీ రాజకీయ జోక్యం, పని భారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితో ప్రభుత్వ సేవకుల పరువుప్రతిష్ఠలు దిగజారుతున్నాయి. పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమ సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగులు ప్రజల్ని వేధిస్తున్నారు. పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనలు వారికి కవచాలుగా ఉన్నాయి. ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలు ఉంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులు పెట్టే బాపతు సామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్లకు అందుబాటులో ఉంటాయి. కాబట్టి నిరూపించుకుని, బయటపడడం సులువు. ప్రభుత్వోద్యోగి అధికార దుర్వినియోగాన్ని లేదా చట్టం నిర్వీర్యం చేయడాన్ని నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి చాలా కష్టమైన పని. అందువల్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయడంతో పాటు అసలు తమ వద్దకు సమస్య వచ్చేదాకా పరిష్కారం చేయకపోవడానికి కారణాలు ఏమిటో అధికారుల నుంచి సంజాయిషీ కోరాలి. అందులో నిర్లక్ష్యం లేదా కారణాలు సరిగా లేకపోతే వారిపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తే, భవిష్యత్తులో ఈ తప్పిదాలు పునరావృతం కావు.

## పాకిస్థాన్‌ను ముంచిన

# మతమౌఢ్యం

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహేబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళుగా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు! 1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థాన్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం. అయితే కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది.



# ఆ ఘర్షణ నుంచే కాంతార పుట్టింది



రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' విజయవంతంగా ప్రదర్శితమవుతున్న విషయం తెలిసిందే. అందులోని ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జరిగిన ఓ ఇంటర్వ్యూలో.. అసలు 'కాంతార' కథ ఎలా పుట్టిందో చెప్పుకొచ్చారు రిషబ్ శెట్టి. '20ఏళ్ల క్రితం మా గ్రామంలో ఓ సంఘటన జరిగింది. ఓ విధంగా 'కాంతార' కథకు బీజం అక్కడే పడిందని చెప్పాలి. వ్యవసాయ భూమికోసం ఓ అటవీ అధికారికీ, రైతుకీ మధ్య జరిగిన ఘర్షణ అది. దాన్ని నేను ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణగా చూడలేదు. ప్రకృతిని కాపాడేందుకు ఇద్దరు పడుతున్న తాపత్రయంగా చూశాను. ఈ అంశాన్ని ఆధారంగా చేసుకొని కథ రాయాలని అప్పుడే నిర్ణయించుకున్నా. అప్పట్నుంచీ మన సంస్కృతి మొత్తం వ్యవసాయం చుట్టూ ఎలా తిరుగుతుందో ఆలోచించడం మొదలుపెట్టా.' అని రిషబ్ తెలిపారు. ఇంకా చెబుతూ "కాంతార' తీస్తున్నప్పుడే అనిపించింది ఈ కథ అందరికీ కనెక్ట్ అవుతుందని. 'కాంతార చాప్టర్ 1'తో ఆ నమ్మకం మరోసారి నిజమైంది. ఆలోచింపజేసే కంటెంట్ కథలో ఉంటే.. థియేటర్ బయట కూడా దాని గురించి ప్రేక్షకులు చర్చించుకుంటారు. మనం తీసే కంటెంట్ సామాన్యుడికి చేరువైతే అందరికీ చేరువైనట్టే.' అని పేర్కొన్నారు రిషబ్ శెట్టి.

## అనుదీప్‌తో సినిమా చేస్తున్నా..

### కామెడీ చేయడం చాలా కష్టమైన పని : కయాదు లోహర్

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్. నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.

# హరిత హరీష్ ఎలిమినేట్

### -దివ్య సేఫ్.. ఎమోషన్స్, టాస్క్‌లతో సందడిగా మారిన ఎపిసోడ్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో మరో ఎలిమినేషన్ ఎపిసోడ్ ముగిసింది. నాలుగో వారం హౌస్ నుంచి కామనర్ హరిత హరీష్ ఎలిమినేట్ అయ్యాడు. ఇప్పటివరకు శ్రష్టి వర్మ, మర్యాద మనీష్, ప్రియ శెట్టి ఎలిమినేట్ కాగా, తాజాగా హరీష్‌తో కలిసి మొత్తం ముగ్గురు కామనర్లు హౌస్ నుంచి బయటకి వచ్చారు. ఈ వారం నామినేషన్‌లో ఆరుగురు సభ్యులు ఉన్నారు . ఫ్లోరా సైని, రీతూ చౌదరి, సంజన, శ్రీజ, దివ్య, హరీష్ ఉండగా, శనివారం ఎపిసోడ్‌లో నాగార్జున రీతూని సేవ్ చేయగా, ఆదివారం ఎపిసోడ్‌లో ఫ్లోరా, సంజన, శ్రీజ సేఫ్ అయ్యారు. చివరగా దివ్య %-% హరీష్ మధ్య ఎలిమినేషన్ రౌండ్ జరిగింది. నాగ్ ఇచ్చిన స్పెషల్ టాస్క్‌లో ఇద్దరూ యాక్టివిటీ రూమ్‌లోకి వెళ్లి, స్వేర్ బాక్స్‌లు బద్దలుకొట్టారు. అందులో 'సేఫ్' అని వచ్చిన దివ్య హౌస్‌లో కొనసాగగా , 'అన్‌సేఫ్' అని వచ్చిన హరీష్ ఎలిమినేట్ అయ్యాడు. స్టేజ్‌పై నాగార్జున హరీష్‌కు ఒక ఇంట్రెస్టింగ్ టాస్క్ ఇచ్చారు . "హౌస్‌లో ఎవరు బ్లాక్ మాస్క్ (అసలైన వ్యక్తిత్వాన్ని దాచుకున్నవారు), ఎవరు వైట్ మాస్క్ (జెన్యూన్‌గా ఉన్నవారు)?" అని అడిగారు. దానికి హరీష్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. భరణి గురించి "రేలంగి మావయ్యలా నటిస్తున్నారు" అని చెప్పాడు. ఇమ్మానుయేల్‌పై "నా మీద అరిచినప్పుడే ఆయన అసలు స్వరూపం తెలిసింది అన్నాడు. డీమాన్ పవన్‌పై "తనలో సత్తా ఉంది, మాస్క్ తీసేసి ఆడితే కింగ్ అవుతాడు" అని అభిప్రాయం తెలిపాడు.

**వైట్ మాస్క్: శ్రీజ, కళ్యాణ్, తనూజ.**

శ్రీజ గురించి మాట్లాడుతూ.. ఆమెకి "కొంచెం తొందరెక్కువ కానీ బుల్లెట్‌లా పాయింట్స్ పెడుతుంది" అన్నాడు. కళ్యాణ్‌కి "రిలేషన్స్ నుంచి బయటకి వస్తే గేమ్‌లో ఇంకా బాగా ఆడగలరు" అని సలహా ఇచ్చాడు. తనూజ గురించి చెబుతూ "తనలో నన్ను నేను చూస్తాను, నిజాయితీగా ఉంటుంది" అని చెప్పాడు. ఆ తర్వాత తనూజ గురించి మాట్లాడుతూ, "గత మూడు రోజులుగా హరీష్ అందరితో బావున్నారు. నన్ను ఫ్లర్ట్ చేశారు కూడా!" అని చెప్పడంతో నాగార్జున పంచ్ వేశారు–"కళ్యాణ్‌కి నిన్ను చూసుకోవాలని చెప్పాల్సిన అవసరం లేదు కదమ్మా.. ఆయన చూసుకుంటాడుగా!" అని వ్యాఖ్యానించి నవ్వులు పూయించారు. ఇలా హరీష్ బిగ్ బాస్ హౌస్‌కు గుడ్‌బై చెప్పాడు.

# సరస్వతిగా వరలక్ష్మి

వరలక్ష్మి శరత్‌కుమార్ తన కెరీర్‌లో మరో అడుగు ముందుకేశారు. స్వీయ దర్శకత్వంలో తన సోదరి పూజా శరత్‌కుమార్‌తో కలిసి ఆమె ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా పేరు 'సరస్వతి'. శనివారం ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని విడుదల చేశారు. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్ పాత్ర ఊహలకు అందని విధంగా ఉంటుందని, ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు. ప్రకాశ్‌రాజ్, ప్రియమణి, నవీన్‌చంద్ర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ప్రవీణ్ డేనియల్, నిర్మాణం: దోస డైరీస్.




Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no :9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146